1st Happy Work Anniversary Year

షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 12 ఫిబ్రవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు


VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

# రాష్ట్రంలో మళ్లీ ఎన్నికలు!?

*తెలంగాణలో ఫిరాయింపు ఎమ్మెల్యేల స్టోరీ క్లైమాక్స్‌కు చేరినట్లే కనిపిస్తోంది. బీఆర్ఎస్ పార్టీలో గెలిచి..కాంగ్రెస్ గూటికి చేరిన జంపింగ్ ఎమ్మెల్యేలపై న్యాయపోరాటం చేస్తోంది కారు పార్టీ. అందులో భాగంగానే సుప్రీంకోర్టులో వరుస విచారణలు జరుగుతున్నాయి. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ టైమ్ కావాలంటూ గడువు కోరడంతో ఇప్పటికే ఓసారి సీరియస్ అయింది. రీజనబుల్ టైమ్‌పై మరోసారి అసెంబ్లీ స్పీకర్‌పై ప్రశ్నలు కురిపించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారి ఇప్పటికే పది నెలలు పూర్తయ్యింది. అయినా స్పీకర్ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో..పది నెలల సమయం రీజనబుల్ టైమ్ కాదా అని క్వశ్చన్ చేసింది సుప్రీంకోర్టు. ఆ తర్వాత మిగతా విచారణను ఈ నెల 18కి వాయిదా వేసింది.*

- ఉపఎన్నికలకు సిద్ధమౌతున్న పార్టీలు
- బీఆర్ఎస్ పార్టీలో గెలిచి.. కాంగ్రెస్ గూటికి చేరిన జంపింగ్ ఎమ్మెల్యేలపై న్యాయపోరాటం చేస్తోంది కారు పార్టీ.
- ఆ పది మంది ఎమ్మెల్యేలపై వేటు పక్కా.. ఉప ఎన్నికలు కూడా ఖాయం అంటూ ధీమాతో బీఆర్ఎస్
- తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ టైమ్ కావాలంటూ గడువు కోరడంతో ఇప్పటికే ఓసారి సుప్రీంకోర్టు సీరియస్ అయింది.
- గతంలో సుప్రీంకోర్టు జోక్యంతో చాలా రాష్ట్రాల్లో పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు
- ఇప్పుడు తెలంగాణలోనూ ఇదే రిపీట్ కాబోతోందా అన్న చర్చ సాగుతోంది

వివరాలు 3లో..




## జమ్మికుంట కమల్ టిఫిన్ సెంటర్ చట్నీలో బొద్దింక

**ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న టిఫిన్ సెంటర్లు**

**టిఫిన్ తిని అస్వస్థతకు గురైన యువకుడు**





**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి ఫిబ్రవరి 11** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని కమల్ టిఫిన్ సెంటర్ లో చట్నీ లో బొద్దింక. యువకుడు తెలిపిన వివరాల ప్రకారం అతడు ఆదివారం రోజున ఉదయం జమ్మికుంట నుండి మహారాష్ట్ర కు వెళ్ళే క్రమంలో రైలు ఆలస్యంగా రావడంతో టిఫిన్ చేద్దామని గాంధీ చౌరస్తా లోని కమల్ టిఫిన్ సెంటర్ లో టిఫిన్ చేయడానికి వెళ్ళగా బజ్జీలను ఆర్డర్ చేసి తింటున్న క్రమంలో చట్నీలో బొద్దింక రావడంతో ఆ యువకుడు ఒక్కసారిగా కంగుతిన్నాడు. ఇదేంటని హోటల్ సిబ్బందిని నిలదీయగా నువ్వే కావాలని అందులో వేసుకున్నావని నాతో వాగ్వాదానికి దిగారు అని, నేనెలా వేస్తాను అని చట్నీలోనే వచ్చిందని ఆ యువకుడు హోటల్ సిబ్బందితో గొడవకు దిగాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్యలో వాగ్వాదం జరిగింది. ఆ సమయంలోనే ట్రైన్ రావడం గమనించిన యువకుడు తినే టిఫిన్ అక్కడే వదిలి వెళ్ళిపోయాడు. రైల్లో వెళ్తున్న క్రమంలో కడుపులో వికారంగా ఉండటంతో రెండుసార్లు వాంతులు జరిగాయని , సోమవారం రోజున వాంతులతో పాటు విరోచనాలు కూడా అయ్యాయని, వాంతులు విరోచనాలతో అస్వస్థకు గురయ్యానని పట్టణంలోని వారి బంధువుకు తెలపడం జరిగింది. విషయం తెలుసుకున్న వారి బంధువు హోటల్ యజమానితో మాట్లాడే ప్రయత్నం చేశాడు కానీ వారు ఆ బంధువును కూడా అతనిదే తప్పు అతనే బొద్దింక కావాలనే వేశాడు అని వెంటనే మాట మార్చి బయట నుండి రావచ్చు కాదా అని తెలిపారు. అతని బందువు కి వారి తప్పు లెనట్టుగానే వ్యవహరించారని,తప్పు కప్పిపుచ్చుకోవాడనికి ప్రయత్నం చేశారని, ఈ క్రమమంలో అతని బంధువు అక్కడే ఉన్న చెత్త డబ్బా పక్కన మిరప బజ్జీలు వేసే మిరపకాయలు ఉండడం గమనించి ఇదేంటని అడగగా అక్కడి నుంచి వాటిని తీసేసి ఆప్పటికప్పుడు అక్కడ శుభ్రం చేసే ప్రయత్నం చేశారు.కాగా హోటల్ యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా రోడ్డుకు దగ్గర్లో గ్యాస్ సిలిండర్లను పెట్టడం, హోటల్ గోడలకు పాచి పట్టి ఉండడం పరిశుభ్రంగా లేకపోవడం గమనించారు. అంతేకాక ప్రతీది వారికి నచ్చినట్టుగా చేయడం గమనించిన అతని బంధువు ఇలాంటి హోటల్ పైన ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎందుకు తనిఖీలు నిర్వహించట్లేదని ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఇలాంటి నాణ్యతలేని హోటళ్లపైన వెంటనే తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆ బంధువు డిమాండ్ చేశారు .



## పక్షపాతం లేని ఏఐని అభివృద్ధి చేద్దాం

- మానవాళికి దిశానిర్దేశం చేసేందుకు ఏఐ అవసరం
- లక్షలాది జీవితాలను మార్చేది ఏఐ
- ఫ్రాన్స్ ఏఐ సమ్మిట్‌లో ప్రధాని మోదీ..
- "మానవజాతి దిశను నిర్దేశించే ఏఐ యుగం ప్రారంభంలో మనం ఉన్నాం
- భారతదేశం తన వైవిధ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తనదైన భాషా ప్రధాన ఏఐ నమూనాను సృష్టిస్తోంది
- కంప్యూటింగ్ వనరులను సమీకరించడానికి ఇండియాకు ఒక ప్రత్యేకమైన ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్య నమూనా ఉంది

## న్యాయం చేస్తాం

**'ఎస్సీ వర్గీకరణ, రిజర్వేషన్లలో కొన్ని లోపాలున్నాయి'**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మంద కృష్ణ మాదిగ భేటీ**



- 'గత మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరుగుతుంది
- సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది
- ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీ లో తీర్మానం చేసిన సీఎం రేవంత్‌కు కృతజ్ఞతలు.
- రేవంత్ రెడ్డి ఎమ్మార్పీఎస్‌కు అండగా నిలిచారు,
- సోదరుడిగా నేనూ అండగా నిలుస్తా!: మంద కృష్ణ మాదిగ

**హైదరాబాద్**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ సందర్భాల్లో ఎమ్మార్పీఎస్‌కు అండగా నిలిచారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. ముఖ్యమంత్రికి ఒక సోదరుడిగా తానూ అండగా ఉంటాన న్నారు. రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా మేలు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని ఆయన అన్నారు. ఎస్సీ వర్గీకరణలో ముఖ్యమంత్రి భాగస్వామ్యమ - మిగతా3లో

## ఈవీఎంల్లో డేటాను డిలీట్ చేయవద్దు

- ఈవీఎంల్లో నిక్షిప్తమైన డేటాపై అనుమానాలు వ్యక్తం చేస్తూ పిటిషన్
- డేటా డిలీట్ చేసే ప్రక్రియనుఇ చేపట్టవద్దని ఎన్నికల కమిషన్‌కు ఆదేశం
- ఎన్నికల పూర్తియిన తర్వాత ఈవీఎంలకు సంబంధించి ఎలాంటి నిర్ధిత ప్రమాణాలు పాటిస్తున్నారో చెప్పాలని ఈసీకి స్పష్టం
- వివిధమైన డేటాను ఈవీఎంల నుంచి తొలగించవద్దు
- అదే సమయంలో ఏ తరహా డేటాను అందులో రీలోడ్ చేయవద్దు'



## రాహుల్ గాంధీ వరంగల్ పర్యటన రద్దు

- ఛత్తీస్‌గఢ్ మావోయిస్టుల ఎన్‌కౌంటర్ నేపథ్యంలో భద్రతా పరమైన ఇబ్బందులు కారణంగా రాహుల్ పర్యటన రద్దు
- బీసీ కుల గణన అంశంలో ప్రజల నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది
- రైల్వే ప్రైవేటీకరణ అంశంపై రైలు ప్రయాణికుల నుంచి అభిప్రాయాలను సేకరించాల్సి ఉంది



# పక్షపాతం లేని ఏఐని అభివృద్ధి చేద్దాం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రస్తుతం ఫ్రాన్స్ పర్యటనలో ఉన్నారు. ఇవాళ పారిస్‌లో జరుగుతున్న ఏఐ శిఖరాగ్ర సమావేశంలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుల్ మెక్రాన్‌లో కలిసి ప్రధాని మోదీ అధ్యక్షత వహించిన ఆయన..ఈ సమావేశంలో పలు విషయాల గురించి ప్రసంగించారు. మానవుల దైనందిన జీవితాల్లో కృత్రిమ మేధస్సు ఎలా కీలక పాత్ర పోషిస్తుందనే దాని గురించి విస్తృతంగా చర్చించారు. ఏఐ ప్రయోజనాలను అందరితో పంచుకోవాలని చెబుతూనే.. కృత్రిమ మేధస్సు పక్షపాతం చూపించే గురించి కూడా హెచ్చరించారు.

**ఏఐ యుగం ప్రారంభంలో ఉన్నాం: మోదీ**

పారిస్‌లో జరిగిన ఏఐ యాక్షన్ సమ్మిట్‌లో ప్రధాని మోదీ మాట్లాడుతూ, "మానవజాతి దిశను నిర్దేశించే ఏఐ యుగం ప్రారంభంలో మనం ఉన్నాం" అని అన్నారు. భారతదేశం తన వైవిధ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తనదైన భాషా ప్రధాన ఏఐ నమూనాను సృష్టిస్తోందని ఈ సందర్భంగా వెల్లడించారు. కంప్యూటింగ్ వనరులను సమీకరించడానికి ఇండియాకు ఒక ప్రత్యేకమైన ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్య నమూనా ఉందని..



దీనిని స్టార్టప్‌లు, పరిశోధకులకు సరసమైన ధరకు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. భవిష్యత్తులో ఏఐ టెక్నాలజీ రూపకల్పనలోని అనుభవాలను, నైపుణ్యాలకు భారతదేశం ఇతర దేశాలతో పంచుకోవడానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

**పక్షపాతం లేని ఏఐని అభివృద్ధి చేద్దాం: మోదీ**

"మనమంతా మన వనరులను, ప్రతిభను ఒకచోట చేర్చుకోవాలని ప్రధాని మోదీ ఏఐ సమ్మిట్‌లో వెల్లడించారు. నమ్మకమైన, పారదర్శకతను పెంపొందించే ఓపెన్ సోర్స్ వ్యవస్థలను అభివృద్ధి చేయాలని.. పక్షపాతం లేని నాణ్యమైన డేటాసెట్‌ల ను అభివృద్ధి చేసి ప్రపంచానికి ప్రయోజనం చేకూర్చాలని అన్నారు. ఏఐ అనేది ప్రజలే కేంద్రీకృతంగా పని చేసేలా ఉం డాలి. సైబర్ భద్రత, తప్పుడు సమాచారం, నకిలీలకు సంబం ధించిన ఆందోళనలను మనమే పరిష్కరించాలి" అని తెలిపారు.

**లక్షలాది జీవితాలను మార్చేది ఏఐ: మోదీ**

ప్రధానమంత్రి మోదీ ఏఐ లక్షలాది మంది జీవితాలను మార్చడానికి ఎలా సహాయపడుతుందో ఏఐ శిఖరాగ్ర సదస్సులో వివరంగా చెప్పారు. ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం ఇలా మరిన్ని రంగాలకు కృత్రిమ మేధ విస్తరణ చేయవచ్చని ఆయన అన్నారు. స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సులభంగా, వేగంగా చేరుకునే ప్రపంచాన్ని సృష్టించడంలో కూడా ఏఐ తప్పక సహాయపడుతుందని ఉద్ఘాటించారు.

## రేపటి నుంచి మహా కుంభమేళాలో..
## ఈ సమయాల్లో నో వెహికల్ జోన్ రూల్.. రూట్ మ్యాప్ విడుదల

మహా కుంభమేళాలో రేపు (ఫిబ్రవరి 12) మాఘ పూర్ణిమ రాజస్నానం. ఈ సందర్భంగా బుధవారం అమృత స్నానం చేయాలని భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. కొన్ని రోజుల ముందు నుంచే ప్రయాగ్‌రాజ్ చుట్టు పట్ల రెండు రోజుల ముందు నుంచే దాదాపు 300 కి.మీ. మేర వాహనాలు నిలిచిపోయాయి. వేలాది మంది భక్తులు దాదాపు 30 గంటలుగా ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకున్నారు. మౌని అమావాస్య సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనను దృష్టిలో ఉంచుకుని మహా కుంభమేళాలో జనసమూహ నియంత్రణకు నో వెహికల్ జోన్ రూల్ తీసుకొచ్చింది యూపీ ప్రభుత్వం. ఏయే సమయాల్లో ఈ నిబంధన జాతర జరిగే ప్రాంతంలో వర్తిస్తుందో రూట్ మ్యాప్ విడుదల చేసింది.

**ప్రయాగ్‌రాజ్‌లో భారీ ట్రాఫిక్ జామ్**

రేపు (ఫిబ్రవరి 12) మాఘ పూర్ణిమ అమృత స్నానం కోసం కావున మహాకుంభమేళాకు వచ్చే భక్తుల రద్దీ విపరీతంగా పెరిగిపోయింది. ప్రయాగ్‌రాజ్ చుట్టుపట్ల 300 కి.మీ మేర వాహనాల నిలిచిపోవడమే ఇందుకు సాక్ష్యం. జాతర జరిగే ప్రాంతంలో భక్తులు నిమిషాల్లో నడవగలిగే దూరాన్ని చేరుకునేందుకు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి. మౌని అమావాస్య నాడు జరిగినట్లుగా తొక్కిసలాట ఏర్పడకుండా భక్తుల రద్దీ నియంత్రణకు ఈ సారి ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది యూపీ ప్రభుత్వం. నో వెహికల్ జోన్ రూల్ సహా వీవీఐపీ పాసులను రద్దు చేస్తూ నిబంధనలు తీసుకొచ్చింది.

**ఈ సమయాల్లో నో పార్కింగ్ రూల్.. వీవీఐపీ పాసులు రద్దు..**

జనవరి 13న ప్రారంభమైన మహా కుంభమేళాను ఇప్పటి వరకూ 40 కోట్లకు మందికి పైగా భక్తులు సందర్శించారు. ఫిబ్రవరి 26 కుంభమేళాలో ఆఖరిరోజు. రేపటి నుంచి




నియమిత ప్రదేశాల్లో మాత్రమే పార్కింగ్ అందుబాటులో ఉంటుంది. మహా కుంభమేళాకు 11 జిల్లాల నుంచి వచ్చే వాహనాల కోసం రూట్ ప్లాన్ విడుదల చేసింది ప్రభుత్వం. 36 పార్కింగ్ స్థలాలలో మాత్రమే వాహనాలను పార్క్ చేయగలరు. సోమవారం రాత్రి 8 గంటల నుంచే మహాకుంభమేళా ప్రాంతంలో పరిపాలనా/వైద్య వాహనాలు మినహా అన్ని రకాల వాహనాలను నిషేధించారు. ఫిబ్రవరి 13 గురువారం ఉదయం 8 గంటల వరకు ఈ నిబంధన అమలవుతుంది. భక్తులు సజావుగా స్నానం చేయడానికి వీలుగా ఫిబ్రవరి 11 ఉదయం 4 గంటల నుంచే మొత్తం మేళా ప్రాంతాన్ని 'నో వెహికల్ జోన్'గా ప్రకటించారు. అత్యవసర సేవలకే అనుమతి ఉంటుంది. అయితే, ఫిబ్రవరి 11న సాయంత్రం 5 గంటల తర్వాత ప్రయాగ్‌రాజ్‌లో 'నో వెహికల్ జోన్' అమలు చేయరు. మహా కుంభ స్నానానికి బయటి నుంచి వచ్చే భక్తులు వాహనాలను ఫిబ్రవరి 11న ఉదయం 4 గంటల తర్వాత సంబంధిత పార్కింగ్ స్థలాల్లోనే పార్క్ చేయాలి. అవసరమైన, అత్యవసర సేవల వాహనాలకు మినహాయింపు ఉంటుంది. ఫిబ్రవరి 12న మేళా ప్రాంతం నుంచి భక్తులను సజావుగా తరలించే వరకూ అడ్వైజరీలో పేర్కొన్న ట్రాఫిక్ రూల్స్ అమల్లో ఉంటాయి. ప్రయాగ్‌రాజ్, మేళా ప్రాంతంలో వాహనాల ప్రవేశం, నిష్క్రమణపై ఉన్న ఈ ఆంక్షలు 'కల్పవాసి' వాహనాలకు కూడా వర్తిస్తాయి.

## జేఈఈ మెయిన్ తొలి సెషన్ ఫలితాలు విడుదల..
# 14 మంది విద్యార్థులకు 100 పర్సంటేజ్

**ఢిల్లీ :** ఐఐటీ, జేఈఈ లాంటి కఠినతరమైన పరీక్షల్లో విద్యార్థులు సరికొత్త రికార్డులు సృష్టించారు. కొద్ది సేపటి క్రితం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన జేఈఈ మెయిన్ 2025 సెషన్ వన్ ఫలితాల్లో దేశ వ్యాప్తంగా 14 మంది విద్యార్థులు 100 పర్సంటేజ్ సాధించారు. వారిలో ఐదుగురు రాజస్థాన్ విద్యార్థులు కాగా తెలుగు రాష్ట్రాల విద్యార్థులు ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌కి చెందిన సాయి మనోఘ్న గుత్తికొండ విద్యార్థిని 100శాతం ఉత్తీర్ణతతో టాపర్‌గా నిలిచారు. ప్రతిష్టాత్మక ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీలు, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఇతర టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్లలో బీటెక్ చేసేందుకు, అదే విధంగా ఐఐటీల్లో బీటెక్‌లో ప్రవేశానికి నిర్వహించే జేఈఈ-అడ్వాన్స్‌డ్‌కు అర్హత పరీక్షగా ఎన్‌టీఏ ఏటా రెండుసార్లు జేఈఈ-మెయిన్ పరీక్షలు నిర్వహిస్తోంది. మొదటి దఫా పరీక్షకు జాతీయ స్థాయిలో 13.8 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా వీరిలో దాదాపు 2 లక్షల మంది తెలుగు రాష్ట్రాల విద్యార్థులు ఉంటారని అంచనా.

**300 మార్కులకు పరీక్ష**

మూడు సబ్జెక్టులలో 300 మార్కులకు పరీక్ష నిర్వహించారు. మ్యాథమెటిక్స్ నుంచి 25, ఫిజిక్స్ నుంచి 25, కెమిస్ట్రీ నుంచి 25 ప్రశ్నలు చొప్పున మొత్తం 75 ప్రశ్నలతో ఒక్కో ప్రశ్నకు 4 మార్కుల చొప్పున పరీక్ష నిర్వహించారు. కాగా ప్రశ్నల క్లిష్టత స్థాయి ఓ మోస్తరుగా ఉందని, ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాలు, గత ప్రశ్న పత్రాలు సాధన చేసిన వారికి కొంత మేలు కలిగించేదిగా ఉందని సబ్జెక్ట్ నిపుణులు చెబుతున్నారు. రెండు సెషన్లలోనూ మ్యాథమెటిక్స్ విభాగం ఓ మోస్తరు క్లిష్టతతో ఉన్నప్పటికీ.. ప్రశ్నలు సుదీర్ఘంగా ఉండడంతో కొందరు విద్యార్థులకు జవాబులిచ్చేందుకు సమయం సరిపోలేదు. ఫిజిక్స్ విభాగం ప్రశ్నలు సులభంగా, కెమిస్ట్రీలో కొన్ని సులభంగా, కొన్ని ఓ మోస్తరు క్లిష్టతతో ఉన్నాయి. ఫిజిక్స్, కెమిస్ట్రీలలో 50 శాతం ప్రశ్నలు చాలా సులభంగా ఉండడం విద్యార్థులకు ఉపశమనం కలిగించింది. ఈ రెండు విభాగాల ప్రశ్నలకు అభ్యర్థులు 45 నిమిషాల చొప్పున సమయంలో జవాబులు ఇవ్వగలిగారు. అయితే మిగతా గంటన్నర సమయంలో మ్యాథమెటిక్స్‌లో 15 నుంచి 20 ప్రశ్నలకు మాత్రమే సమాధానం ఇవ్వగలిగినట్లు పలువురు విద్యార్థులు తెలిపారు. ప్రశ్నలు చాలా సుదీర్ఘంగా ఉండడమే ఇందుకు కారణంగా సబ్జెక్ట్ నిపుణులు చెబుతున్నారు.



ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాల నుంచే కెమిస్ట్రీ ప్రశ్నలు.

తొలిరోజు రెండు సెషన్లలోనూ ప్రశ్నలు జేఈఈ%-%మెయిన్ గత ప్రశ్నపత్రాల నుంచే ఎక్కువగా అడిగారు. ముఖ్యంగా 2021, 2022 ప్రశ్నలకు సరిపోలే విధంగా చాలా ప్రశ్నలు ఉన్నట్లు నిపుణులు తెలిపారు. ఇక కెమిస్ట్రీలో అధిక శాతం ప్రశ్నలు ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాల నుంచే.. డైరెక్ట్ కొశ్చన్స్‌గా అడగడంతో ప్రాక్టీస్ చేసిన వారికి ఎక్కువ మార్కులు వచ్చే అవకాశం ఉంది. ఫిజికల్ కెమిస్ట్రీ నుంచి 35 శాతం, ఆర్గానిక్ కెమిస్ట్రీ నుంచి 35 శాతం, ఇన్%-%ఆర్గానిక్ కెమిస్ట్రీ నుంచి 30 శాతం ప్రశ్నలున్నాయి. కెమికల్ బాండింగ్, బయో మాలిక్యూల్స్, మోల్ కాన్సెప్ట్, కాటలిస్ట్స్, వేవ్ లెంగ్త్, ఎస్‌ఎంఆర్, పొటెన్షియల్ మీటర్, కెమికల్ ఈక్వేషన్ ఎనర్జీ, రేడియో యాక్టివ్ డికే, ఆర్గానిక్ కెమిస్ట్రీ (3 ప్రశ్నలు), కో ఆర్డినేట్ కాంపౌండ్, ఆక్సిడేషన్ స్టేట్‌ల నుంచి ప్రశ్నలు వచ్చాయి.

**ఫిజిక్స్, మ్యాథ్స్‌లో ఇలా..**

ఫిజిక్స్‌లో థర్మోడైనమిక్స్, ప్రొజెక్టైల్ మోషన్, ఎలక్ట్రిక్ సర్క్యూట్, డయోడ్స్, ఈఎం వేవ్స్, మోడ్రన్ ఫిజిక్స్, రే ఆప్టిక్స్, సెమీ కండక్టర్స్, హీట్ ట్రాన్స్‌ఫర్, ఏసీ సర్క్యూట్, డైమెన్షనల్ ఫార్ములా, ఫోర్స్, మూమెంట్ ఆఫ్ ఇనెర్షియా ఆఫ్ స్పియర్ నుంచి ప్రశ్నలు అడిగారు. మ్యాథ్స్‌లో స్టాటిస్టిక్స్, ప్రాబబిలిటీ, సింపుల్ ప్రాబ్లమ్, వెక్టార్, 3డి జామెట్రీ, షార్టెస్ట్ డిస్టెన్స్ ప్రాబ్లమ్, మాట్రిసెస్, డిటర్మినెంట్స్, బయనామియల్ థీమర్, ట్రిగ్నోమెట్రీ, క్వాడ్రాట్రిక్ ప్రొడక్ట్ ఆఫ్ ఆల్ సొల్యూషన్స్, సిరీస్, పారాబోలా, ఏరియా ఆఫ్ సర్కిల్, పెర్ముటేషన్, హైపర్ బోలా, డిఫరెన్షియల్ ఈక్వేషన్, సర్కిల్ ఇంటర్‌సెక్టింగ్ ప్రాబ్లమ్స్ అడిగారు.

**అడ్వాన్స్‌డ్‌కు కటాఫ్ అంచనా ఇలా..**

జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు కటాఫ్ అంచనాలను పరిగణనలోకి తీసుకుంటే.. జనరల్ కేటగిరీలో 91%-%92 మార్కులు, ఈడబ్ల్యూఎస్ కేటగిరీలో 79%-%80, ఓబీసీ కేటగిరీలో 77%-%78, ఎస్సీ కేటగిరీలో 56%-%58, ఎస్‌టీ కేటగిరీలో 42%-%44 మార్కులు కటాఫ్‌గా ఉండవచ్చని అంచనా వేస్తున్నారు

### ఈవీఎంల్లో డేటాను డిలీట్ చేయవద్దు



**న్యూఢిల్లీ:** ఎన్నికల ప్రక్రియ ముగిసి ఫలితాలు వచ్చిన తర్వాత ఈవీఎంల్లో నిక్షిప్తమై ఉన్న డేటాను డిలీట్ చేయవద్దని ఈసీకి సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈవీఎంల్లో నిక్షిప్తమైన డేటాపై అనుమానాలు వ్యక్తం చేస్తూ హరియాణా రాష్ట్ర అసోసియేషన్ ఆఫ్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్, కాంగ్రెస్ నేతలు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. డేటా డిలీట్ చేసే ప్రక్రియనుబ చేపట్టవద్దని ఎన్నికల కమిషన్‌కు ఆదేశించింది. ఎన్నికల పూర్తియిన తర్వాత ఈవీఎంలకు సంబంధించి ఎలాంటి నిర్ణీత ప్రమాణాలు పాటిస్తున్నారో చెప్పాలని ఈసీకి స్పష్టం చేసింది. 'ఓట్ల కౌంటింగ్ ప్రక్రియ పూర్తయిపోయిందని భావించి ఈవీఎంల్లో ఉన్న డేటా తొలగించకండి. ఏవిధమైన డేటాను ఈవీఎంల నుంచి తొలగించవద్దు. అదే సమయంలో ఏ తరహా డేటాను అందులో రీలోడ్ చేయవద్దు' అని చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ఎన్నికల కమిషన్ అనేది డేటా అవసరమైన పక్షంలో కోర్టుకు సమర్పించాల్సి ఉండటంతో డేటా తొలిగించే ప్రక్రియ జరిగితే దాని వల్ల సమస్యలు ఉత్పన్నం అయ్యే అవకాశాలు ఉన్నాయని గ్రహించాలని పేర్కొంది. ఒకవేళ ఓటమి పాలైన అభ్యర్థి వివరణ కోరిన పక్షంలో ఈవీఎంల్లో ఎటువంటి ట్యాంపరింగ్ జరగలేదనే విషయాన్ని ఒక ఇంజనీర్ సాయంతో ధృవీకరించాల్సి ఉంటుందన్నారు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా. అదే సమయంలో ఈవీఎంల్లోని మైక్రో కంట్రోలర్, మెమొరీల్లో ఉన్న డేటాను తొలగించే ముందు ఏ విధానం అమలు చేస్తున్నారో 15 రోజుల్లోగా వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ పిటిషన్‌ట్కు విచారణను మార్చి 3వ తేదీకి వాయిదా వేసింది సుప్రీంకోర్టు.

### జమ్మూకశ్మీర్‌లో ఐఈడీ పేలుడు..
### ఇద్దరు సైనికుల మృతి



ఇంటర్నెట్ డెస్క్: జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులు అమర్చిన ఐఈడీ బాంబు పేలడంతో ఇద్దరు సైనికులు మృతి చెందగా మరో సైనికుడు గాయాలపాలయ్యారు. అఖనూర్ సెక్టర్‌లో మంగళవారం సైనికదళాలు సరిహద్దు వెంబడి గస్తీ నిర్వహిస్తుండగా మధ్యాహ్నం 3.30 సమయంలో ఈ బాంబు పేలినట్టు ఆర్మీ ఓ ప్రకటనలో తెలిపింది. పేలుడుతో తీవ్ర గాయాల పాలైన సైనికులను స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో ఓ కెప్టెన్, మరో సైనికుడు చికిత్స పొందుతూ మృతి చెందారు. మరో సైనికుడిని చికిత్స నిమిత్తం గగన మార్గంలో ఆర్మీ ఆసుపత్రికి తరలించామని, అతడికి ప్రాణాపాయం తప్పిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. మరో వైపు ఘటన తరువాత సైన్యం ఆ ప్రాంతంలో అదనపు దళాలను మోహరించింది. ఎల్‌ఓసీ వెంబడి తనిఖీలను ముమ్మరం చేసింది. పేలుడు ఘటన గురించి జమ్మూలోని వైట్ నైట్ కోర్ యూనిట్ ఎక్స్ వేదికగా వెల్లడించింది. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన సైనికులకు వందనాలు అర్పిస్తున్నామని పేర్కొంది. కాగా, రెండు రోజుల క్రితం ఖేరీ సెక్టర్‌లో ఎల్‌ఓసీ వెంబడి ఉన్న అటవీ ప్రాంతంలో దాగున్న ఉగ్రవాదులు ఆర్మీ గస్తీ దళంపై కాల్పులకు తెగబడ్డారు. సరిహద్దు దాటి దేశంలోకి అక్రమంగా చొరబడేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో ఆర్మీ ఎదురుపడటంతో వారు కాల్పులకు దిగారు. దీంతో, భారత సైనికులు కూడా ఎదురు దాడి చేశారు. ఆ తరువాత చొరబాట్ల నిలవరించే చర్యలను సైన్యం మరింత కట్టుదిట్టం చేసింది. గస్తీని తీవ్రతరం చేసింది.

### పంజాబ్ సీఎంను మార్చేయబోతున్నారా?



**న్యూఢిల్లీ:** ఢిల్లీ ఫలితం నేపథ్యంలో.. పొరుగున్న ఉన్న పంజాబ్ ముఖ్యమంత్రిని అక్కడి అధికార ఆమ్‌ఆద్మీ పార్టీ మార్చేయబోతోందంటూ ప్రచారం నడుస్తోంది. ప్రస్తుత సీఎం భగవంత్ మాన్ విషయంలో ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద కేజ్రీవాల్ అసంతృప్తిగా ఉన్నారని, హామీల అమలులో మాన్ ఘోరంగా విఫలమయ్యారని, త్వరలో ఆయన్ని తప్పించి సమర్థుడిని ఎంపిక చేయబోతున్నారన్నది ఆ ప్రచార సారాంశం. దీనిపై పంజాబ్ సీఎం మాన్ స్పందించారు. ఢిల్లీలో ఇవాళ పంజాబ్ ఆప్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, ఇతర ముఖ్యనేతలు హాజరయ్యారు. ఆ మీటింగ్ తర్వాత.. ఢిల్లీ బీజేపీ ఎమ్మెల్యే(నూతన) మజిందర్ సింగ్ సిర్సా చేసిన కామెంట్ల గురించి మాన్‌కు మీడియా నుంచి ప్రశ్నెదురైంది. దానికి ఆయన గట్టిగా నవ్వారు. వాళ్లను అలా మాట్లాడనివ్వండి అని మీడియాతో చెప్పారు. పంజాబ్ ఆప్‌లో ఎలాంటి మార్పు ఉండబోదు. ఢిల్లీ ఫలితాల తర్వాత పంజాబ్ యూనిట్ మా పార్టీ కన్వీనర్‌ను కలవాలనుకుంది. అందుకే వచ్చాం. ఇవాల్టి మీటింగ్‌లో అలాంటి అంశం కూడా ఏదీ చర్చకు రాలేదు. పంజాబ్‌లో మా ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉంది. ప్రత్యర్థులు ఎన్ని రకాల ప్రచారాలు చేసినా.. మాకొచ్చిన నష్టమేమీ లేదు అని అన్నారాయన. అదే సమయంలో.. తనతో ఇరవై మంది పంజాబ్ ఆప్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారంటూ కాంగ్రెస్ నేత ప్రతాప్ సింగ్ బజ్వా చేసిన వ్యాఖ్యలపైనా మాన్ స్పందించారు. "ఆయన గత మూడేళ్లుగా ఆ మాటే చెబుతూ వస్తున్నారు. ఆ లెక్కలో ఎలాంటి మార్పు రావడం లేదు. ఒకసారి మొన్నటి ఢిల్లీ ఎన్నికల్లో.. ఆ పార్టీ ఎన్ని సీట్లు నెగ్గిందో ఆయన్ని లెక్కించుకోమనండి" అంటూ ఎద్దేశా చేశారాయన. అలాగే.. ఎన్నికల హామీలను పంజాబ్ ఆప్ ప్రభుత్వం విస్మరిస్తోందన్న విమర్శలపైనా మాన్ స్పందించారు. ఎట్టి పరిస్థితుల్లో హామీలను అమలు చేసి తీరతామని ఉద్ఘాటించారాయన. ఇదిలా ఉంటే.. 117 మంది సభ్యులున్న పంజాబ్ అసెంబ్లీలో 93 మంది ఆప్ సభ్యులు ఉండగా, 16 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారు.

# బీసీలను నమ్మించి మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్

..మోకు దెబ్బ జిల్లా కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఫిబ్రవరి 11:** సమగ్ర కుల గణన లో బీసీ లు 46 శాతం ఉన్నట్టుగా సర్వే ఫలితాలు చూపటం పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయని 2014లో గత ప్రభుత్వం 52 శాతం ఉన్నట్టుగా అధికారికంగా ప్రకటించుకున్న సర్వే రిపోర్టు గణాంకాలు చెబుతుంటే 2024లో 46శాతం ఉన్నట్టు బీసీ జనాభాను తగ్గించి చూపటం బీసీ లను రాజకీయంగా అణిచి వేయాలనే కుట్ర జరుగుతోందని సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన ఒక ప్రకటనలో తెలుపుతూ గత పది సంవత్సరాల్లో బీసీ జనాభా దాదాపు 5 శాతం పెరిగిందని అగ్రకులాల జనాభా పెరుగకున్నా 2 శాతం పెరిగినట్టుగా తప్పుడు సర్వేలు చూపి ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ కాపాడుకోవడానికి బీసీలను బలిపశువులను చేస్తున్నారని తెలిపారు. ఏ మతంలో ఉన్న ఏ కులంలో ఉన్న బీసీలు బీసీలు గానే సర్వే రిపోర్టు ఉండాలని హిందు బీసీలు గా ముస్లిం బీసీ లుగా బీసీల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం రాహుల్ గాంధీ తెలంగాణ ను ఆదర్శంగా తీసుకొని దేశ వ్యాప్తంగా బీసీలకు న్యాయం జరిగే విధంగా పోరాడుతుంటే తెలంగాణలో రెడ్ల నాయకత్వంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బీసీలను అణిచి వేస్తోందని కాంగ్రెస్ జాతీయ నాయకత్వానికి తప్పుడు రిపోర్టు ఇచ్చి అన్యాయం చేస్తోందని ఆరోపించారు. కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీ లకు స్థానిక సంస్థల ఎలక్షన్ లో 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని ఎన్నికల సమయంలో చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేసి రిజర్వేషన్ అమలు చేయకుండా హడావిడి గా అసెంబ్లీ ఆమోదం తెలిపి కేంద్ర ప్రభుత్వం మీద నెట్టి తప్పించుకోవాలని చూస్తోందని బీసీలను నమ్మించి మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ కుట్రను బీసీలు పసిగట్టి కుటిల రాజకీయాలను ఎండగట్టాలని పేర్కొన్నారు. ఈ పరిణామాలు చూస్తుంటే అగ్రవర్ణ పార్టీల చేతుల్లో అణిచి వేతకు గురవుతున్న బీసీలు రాజకీయంగా బీసీల నాయకత్వంలో కొత్త రాజకీయ పార్టీ ఏర్పడాల్సిన తరుణం ఆసన్నమైంది అని అన్నారు.



## మీ- సేవా సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఫిబ్రవరి 11:** ప్రభుత్వం అందించే పథకాలతో పాటు పలు సేవలను అందించే మీ- సేవా కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఈ- జిల్లా మేనేజర్ ఎన్ సాయి కుమార్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు లో పలు మీ సేవా కేంద్రాలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా నూతన ఆహార భద్రత కార్డు దరఖాస్తు సర్వీస్ గురించి మీ సేవా కేంద్రాల నిర్వాహకులకు తగు సూచనలు సలహాలను ఇచ్చారు. నిర్ణీత రుసుము చెల్లించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. గతంలో ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభ ద్వారా దరఖాస్తులు సమర్పించిన అభ్యర్థులు మరలా దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మీ సేవా నిర్వాహకులు చిక్క శ్రవణ్ కుమార్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# చెరువుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 11:** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని తుర్క చెరువు, శ్రీరామ్ కుంట చెరువులను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాజీ కార్పొరేటర్లు, అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... చెరువుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, చెరువుల పరిరక్షణ తో సమీప కాలనీ వాసులకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు పర్యావరణ పరిరక్షణ చెందుతుందన్నారు. గత పదేళ్ల కాలంలో మిషన్ కాకతీయ పథకం కింద నియోజకవర్గ పరిధిలోని అనేక చెరువులను అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గ పరిధిలోని అన్ని చెరువులను అభివృద్ధి పరుస్తామని అన్నారు. అంతకు ముందు స్థానికంగా గల హనుమాన్ దేవాలయంలో ఆంజనేయ స్వామి వారికి, కనకాల మేడలమ్మ దేవాలయంలో అమ్మవారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ సాబీర్ అలీ, మేనేజర్ జయరాజ్, పవన్, ఏఈ ప్రవీణ్, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు జ్యోతి నర్సింహా రెడ్డి, బొర్రా దేవి చందు ముదిరాజ్, పెద్ది రెడ్డి సుజాత, బాలాజీ నాయక్, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం, చంద్రగిరి జ్యోతి సతీష్, ఉపాధ్యక్షులు అజయ్ చౌదరి, 29వ డివిజన్ అధ్యక్షులు నర్సింహా రాజు, నాయకులు సాంబశివ రెడ్డి, సీనియర్ నాయకులు ఎస్కే ఖాన్, స్వామి, దశరథ్, జస్వంత్, ముత్యాలు, బిక్షపతి, మేకల మధుసూదన్, సంద్ర వెంకటేష్, ప్రదీప్, అజయ్ చౌదరి, దూసకాంటి వెంకటేష్, విష్ణు, ఎన్ఎంసి మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, మహిళా నాయకులు కృష్ణ మంజరి, లత, బాచుపల్లి డివిజన్ వైశ్య ఫెడరేషన్ అధ్యక్షులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.





## రోడ్డు పనులు వేగంగా పూర్తి చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి వినతి పత్రం అందజేసిన కోలన్ హనుమంత్ రెడ్డి

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 11:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మల్లంపేట ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ నుండి బాచుపల్లి వరకు వెళ్లే రోడ్డు ను హెచ్ఎండిఏ వాటర్ వర్క్స్ ఎలక్ట్రిసిటీ అధికారుల సమన్వయ లోపంతో నిధులు లేక రోడ్డు ను పూర్తి చేయనందున స్థానిక ప్రజల ఇబ్బందులను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకు రాగా రోడ్డు సమస్య ఉందని మంత్రికి విన్నవించగా వెంటనే సానుకూలంగా స్పందించిన మంత్రి వెంకట్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి అతి త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.




## కాంగ్రెస్ పార్టీ పెద్ద పాపయ్య పల్లి గ్రామ అధ్యక్షుడుగా పోసు రాజమౌళి ఎన్నిక

గ్రామ అధ్యక్ష ఎన్నిక అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజమౌళికి చిరు సన్మానం



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి ఫిబ్రవరి 11:** హుజురాబాద్ మండలంలోని పెద్ద పాపయ్య పల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు పోసు రాజమౌళి ని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులుగా సింగపూర్ గ్రామంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . పోసు రాజమౌళి మాట్లాడుతూ గ్రామ అధ్యక్ష పదవికి సహకరించిన ప్రణవ్ బాబు కు కాంగ్రెస్ పార్టీ మండల,గ్రామ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాంద్ పాషా,కొక్కుల రవీందర్ ,నరెడ్ల ఇంద్రసేనారెడ్డి, సంగెం కృష్ణమూర్తి ,నరెడ్ల వినోద్ రెడ్డి, ఇసంపెల్లి రాజేందర్, ఓదెలు తదితరులు పాల్గొన్నారు

## శేరి లింగంపల్లి జోన్ లో బల్దియా కమిషనర్ పర్యటన



**షణ్ముఖ వెలుగు, శేరిలింగంపల్లి ప్రతినిధిఫిబ్రవరి 11:** శేరిలింగంపల్లి జోన్ పరిధిలో బల్దియా కమీషనర్ ఇలంబర్తి హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫ రాజ్ అహ్మద్ ,ట్రాఫిక్ సి పి జోయస్ డేవిడ్, ప్రాజెక్ట్స్ సిఇ భాస్కర్ రెడ్డి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి సహా ప్రాజెక్టు విభాగంతో పాటు ఇతర విభాగాల అధికారులతో కలిసి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా జోన్ పరిధిలోని ఐఐటి జంక్షన్ గచ్చిబౌలి జంక్షన్ ,రాడిసన్ జంక్షన్ ల వద్ద చేపట్టనున్న కూడళ్లు అభివృద్ధి సుందరీ కరణ పనులను కమిషనర్ పరిశీలించారు .ఐఐటి జంక్షన్ వద్ద హెచ్ సి టి పథకంలో కొత్తగా నిర్మించబోయే ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలను ప్రాజెక్టు విభాగం అధికారులతో సమీక్షించారు. జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి కూడళ్లు అభివృద్ధికి చేపడుతున్న చర్యలను కమిషనర్ కు వివరించారు . ఈ సందర్భంగా బల్దియా కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ కూడళ్లు సుందరీ కరణ పనులను వేగవంతం చేయాలని సూచించారు .పెరుగుతున్న ట్రాఫిక్ కు అనుగుణంగా కూడళ్లు ను అభివృద్ధి పరిచి వాహనాలు సులువుగా ముందుకు సాగేలా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వాహనదారులకు ఎటువంటి అసౌకర్యం కలగని రీతిలో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు .ఐఐటి జంక్షన్ లో చేపట్టనున్న ఫ్లై ఓవర్ ,అండర్ పాస్ నిర్మాణములకై ఆస్తుల సేకరణ ట్రాఫిక్ ఇతర అంశాలను ప్రాజెక్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు .ఐటి పరిశ్రమలు అధికంగా ఉన్న శేరిలింగంపల్లి జోన్ లో రహదారుల విస్తరణ, కూడళ్లు సుందరీకరణ మరింత సౌకర్యాన్ని కలిగించేలా చూడాలని అధికారులను కమిషనర్ ఇలంబర్తి ఆదేశించారు . ఈ కార్యక్రమంలో పలు విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## మన్నె గూడెం మల్లికార్జున స్వామి జాతరలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 11:** జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని భీమారం మండల మన్నె గూడెం గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి జాతరలో వెంకట్రావుపేట గ్రామంలోని మల్లన్న స్వామి జాతర మహోత్సవంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ప్రభుత్వ విప్ ను ఘనంగా సన్మానించారు.. మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని కోరుకున్నారు



## ప్రత్యేక గ్రామ పంచాయతీ కొరకు గ్రామస్థులు ఎదురుచూపు

**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం ప్రతినిధి ఫిబ్రవరి 11:** శ్రీరంగాపురం మండల కేంద్ర పరిధిలోని నాగరాల గ్రామం రంగ సముద్ర జలాశయంలో ముంపుకు గురి కావడం వల్ల గతంలో ప్రభుత్వం మూడు కేంద్రాలుగా ఏర్పాటు చేయడం జరిగింది. మూడు కేంద్రాలుగా ఉన్న ప్రజలకు ఒకే గ్రామ పంచాయతీ ఉండడంతో ఇబ్బందిగా మారడం జరిగింది. ప్రస్తుతం నాగరాల కేంద్రం1 లో గ్రామ పంచాయతీ కార్యాలయం ఉండడం ఇక్కడి నుంచి కేంద్రం 2 మరియు కేంద్రం 3 లకు చాలా దూరం ఉండడంతో ప్రజలు బస్సు సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మిగిలిన రెండు సెంటర్లకు గ్రామ పంచాయితీల ఏర్పాటు చేయాలని ఆయా కేంద్రాల ప్రజలు కోరుతున్నారు.




## గుర్తు తెలియని వాహనం ఢీ కొని ఉపాధ్యాయురాలు మృతి





**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 11:** గుర్తు తెలియని వాహనం ఢీ కొని ప్రభుత్వ ఉపాధ్యాయురాలు మృతి చెందిన ఘటన అడ్డ గూడూరు మండల పరిధిలోని చౌళ్ల రామారం గ్రామ శివారులో జరిగింది. అడ్డ గూడూరు ఎస్సై డి నాగరాజు తెలిపిన వివరాలు ప్రకారం.. మోత్కూరు మండలం దాచారం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న ఎండి కుదషియా జబీనా బేగం వయసు 54 సంవత్సరాలు అడ్డ గూడూరు హైస్కూల్లో నిర్వహించే స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ కు హాజరవుటకు తన యొక్క స్కూటీ పై వస్తుండగా చౌళ్ల రామారం గ్రామంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మరణించిందని తెలిపారు ఆమె భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అడ్డ గూడూరు ఎస్సై డి నాగరాజు తెలిపారు

## ఘనంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం




**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి ఫిబ్రవరి 11:** మెట్ పల్లి పట్టణంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి 30 వ వార్షికోత్సవం పురస్కరించుకొని కళ్యాణ బ్రహ్మోత్సవాలు నేడు ఘనంగా ప్రారంభమవుతున్నాయి సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు సత్యనారాయణ స్వామి కథలు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించనున్నారు పట్టణ గ్రామీణ ప్రజలు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

## స్థానిక సంస్థలకు సంబంధించిన ఓటర్ల జాబితా విడుదల



**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం ప్రతినిధి ఫిబ్రవరి 11:** శ్రీరంగాపురం మండల కేంద్ర పరిధిలోని ఒక జడ్పిటిసి,ఆరు ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన ఓటర్ల జాబితాను విడుదల చేయడం జరిగిందని ఎంపీడీవో రవి నారాయణ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని మొత్తం 16770 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 8242, స్త్రీలు 8528 ఉన్నారు. మొత్తం 8 గ్రామ పంచాయతీల పరిధిలో 82 వార్డులు ఉండగా 27 పోలింగ్ కేంద్రాలను గుర్తించామని వారు తెలిపారు.

## మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ తో ఫోన్ లో మాట్లాడిన ఎమ్మెల్యే**

**మృతదేహాలను మధ్య ప్రదేశ్ నుండి త్వరగా తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలని కోరారు**



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి ఫిబ్రవరి 11:** మహా కుంభమేళా నుంచి తిరిగొస్తుండగా ఘోర రోడ్డు ప్రమాదం నాచారంకి చెందిన ఏడుగురు మృతి చెందడం పట్ల ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మృతుల పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఎన్ హెచ్- 30 పై మధ్యప్రదేశ్ లోని జబల్ పూర్ జిల్లా సిహోరా వద్ద వీరు ప్రయాణిస్తున్న మినీ బస్సును లారీ ఢీ కొట్టిన ఘటనలో ఏడుగురు అక్కడికక్కడనే మృతిచెందగా.. మరి కొందరికి గాయాలైనట్లు తెలుస్తోందని ఆయన అన్నారు. వీరి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పోస్టుమార్టం త్వరగా పూర్తి చేయాలని గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని కోరారు. ఎప్పటి కప్పుడు సమాచారం అందజేయాలని స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ ను కోరారు.

## ఒక నెంబర్ తో పర్మిషన్ మరో నంబర్ ట్రాలీ తో ఇసుక తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 11:** ఎల్లారెడ్డి పేట మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన కంకణాల సుధాకర్ అనునతడు ఇసుక తరలింపుకుఒక నంబర్ ట్రాక్టర్ ట్రాలి కి పర్మిషన్ తీసుకుని మరో నెంబర్ కలిగిన ట్రాలీ తో ఇసుక ను అతివేగంగా అజాగ్రత్తగా ట్రాక్టర్ నడుపుతూ ఇసుకను తరలించగా కంకణాల సుధాకర్ మరియు డ్రైవర్ సూర నర్సింహులు లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్లారెడ్డి పేట ఎస్సై రమాకాంత్ తెలిపినారు.

## కుంభమేళాలో గ్రేటర్ హైదరాబాద్ ముదిరాజ్ మహాసభ నాయకులు



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి ఫిబ్రవరి 11:** ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళాలో పుణ్య స్నానాలు ఉత్సాహంగా సాగుతోంది. కోట్లాది మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. మంగళవారం రోజు జిహెచ్ఎంసి గ్రేటర్ హైదరాబాద్ ముదిరాజు మహాసభ నాయకులు ఇండ్ల సాయి కుమార్ కుంభమేళాలో పాల్గొని పుణ్య స్నానాలను ఆచరించారు. ఈ సందర్భంగా ఇండ్ల సాయి కుమార్ మాట్లాడుతూ. మహా కుంభమేళాలో పాల్గొని పుణ్యస్నానాలు ఆచరించడం తో తన జీవితం ధన్య మైందని అన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఈ ఘట్టం చారిత్రాత్మక క్షణం అని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని,స్వామి వారి ఆశీర్వాదం ఉండాలని మొక్కులు చెల్లించి పుణ్య స్నానం ఆచరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వివేక్ ఆనంద్ వినోద్ ప్రశాంత్ కిట్టు తదితరులు పాల్గొన్నారు

## న్యాయవాది అల్లె రాము ను సన్మానించిన జువ్వాడి నర్సింగ్ రావు



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి ఫిబ్రవరి 11:** జగిత్యాల జిల్లా కోరుట్ల సీనియర్ జర్నలిస్టు అల్లె రాము బార్ అసోసియేషన్ లో సభ్యత్వం తీసుకుని ప్రాక్టీస్ ప్రారంభిస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగ్ రావు న్యాయవాది అల్లె రాము ను శాలువాతో సన్మానించారు

## మెట్ పల్లి లోని పలు వార్డుల్లో

# పారిశుద్ధ్యం పనులను పర్యవేక్షించిన కమిషనర్ టి మోహన్




**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి ఫిబ్రవరి 11:** మెట్ పల్లి పట్టణంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ పలు వార్డుల్లో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డులలో స్పెషల్ శానిటేషన్ పనులు నిర్వహించడం జరుగుతుందని వార్డుల్లో ప్రధానమైన మురికి కాలువలు తీయించడం జరుగుతుందని ప్రజలందరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలు ఇంటి ముందు ఉన్న మురికి కాలువలో ఇంటి నుండి వెలువడే చెత్తను గాని ప్లాస్టిక్ కవర్స్ గాని పారేయరాదని గటేర్లలో గాని రోడ్లపై గాని చెత్త చేసినచో జరిమానా విధించి బడుతుంది అని అన్నారు మున్సిపల్ ఆటోలకు తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని దుకాణం యజమానులు ప్లాస్టిక్ కవర్స్ వాడ రాదని వాడినచో జరిమానా విధించి లైసెన్స్ రద్దు చేయబడుతుంది అని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్ స్పెక్టర్ రత్నాకర్, ముజీబ్, నరేష్,నిజాం తదితరులు పాల్గొన్నారు

# ఎల్లారెడ్డి పేట జర్నలిస్టులకు సన్మానం





**ప్రభుత్వానికి ప్రజలకు వారధి జర్నలిస్టులు పనిచేయాలి మాజీ జడ్పిటిసి చీటీ లక్ష్మణ్ రావు**

**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 11:** ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని మాజీ జడ్పిటిసి కార్యాలయం లో మాజీ జడ్పిటిసి చీటీ లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి పేట మండల జర్నలిస్టులను సన్మానించారు. ఇటీవల నూతనంగా ప్రెస్ క్లబ్ ఏర్పాటు కాగా ప్రెస్ క్లబ్ లో సభ్యులైన జర్నలిస్టులను, నూతన కార్యవర్గాన్ని, సభ్యులను శాలువాలతో ఘనంగా లక్ష్మణ్ రావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి చీటీ లక్ష్మణ్ రావు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా జర్నలిస్టులు వుంటూ పనిచేయాలన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. అనంతరం ప్యాక్స్ చైర్మన్, జిల్లా రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి కూడా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ గుల్లపల్లి నరసింహారెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంధారపు బాలరెడ్డి, సీనియర్ నాయకులు పందిర్ల పరుశరామ్ గౌడ్, ఎనగందుల నర్సింలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు జబ్బర్, గనమేని సుధాకర్ రావు, మహేష్, మధు, దేవరాజు, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

## పండిట్ దీన్ దయాళ్ కు

# నివాళులర్పించిన బిజెపి కోరుట్ల పట్టణ శాఖ

**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి ఫిబ్రవరి 11:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో మంగళవారం రోజున స్థానిక రాయికల్ రోడ్ చౌరస్తా సమీపంలో బీజేపీ అధ్యక్షులు బింగి వెంకటేష్ ఆధ్వర్యంలో పేదప్రజల అవసరాలు తీర్చగలిగే సిద్ధాంతమైన ఏకాత్మ మానవతావాద సిద్ధాంతకర్త, భరతమాత ముద్దుబిడ్డ, జన్ సంఘ్ వ్యవస్థాపకులు, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు డా యాదగిరి బాబు మాట్లాడుతూ దీన్ దయాళ్ పాత్ర పార్టీ రాజకీయాల్లో ఎంతో క్రియాశీల మైంది ఆ మహనీయుని సేవలు ఎనలేనివని ఆయనను కొనియాడుతూ నేటి శత్రువు రేపు మన ఓటరు అవుతాడు, రేపటి ఓటరు ఎల్లుండి మన సభ్యుడు అవుతాడు, ఎల్లుండి మన సభ్యుడైన వాడు ఆ తర్వాత మన క్రియాశీల కార్యకర్త అవుతాడు అని దీన్ దయాళ్ మాటలను





స్మరించుకున్నారు .వారితో పాటు విగ్రహ వ్యవస్థాపకులు కైరంకొండ రాజేశం, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఇట్యాల నవీన్, జిల్లా నాయకులు తిరుమల వాసు, సుదవేణి మహేష్, చిరుమళ్ల ధనుంజయ్, ఇందూరి సత్యం, ఎర్ర రాజేందర్, ముల్క ఆంజనేయులు, పొతుగంటి శ్రీనివాస్, చరణ్, పెండెం గణేష్, గిన్నెల అశోక్, బిజెవైఎం సడిగె మహేష్, కలాల సాయి చందు, తోట దుర్గ ప్రసాద్, దామ శ్రవణ్, మ్యాకల గణేష్, చంద్ పాషా, వాసం లోకేష్, కోరుట్ల పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ఎంఏసి డైరెక్టర్ అయిత మోహన్ తన కూతురు వివాహా శుభ లేఖ అందజేత



**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు ఫిబ్రవరి 11:** జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ మేడిపల్లి మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్ దమ్మన్నపేట గ్రామానికి చెందిన అయిత మోహన్ తన కూతురు వివాహం ఈ నెల 16 ఆదివారం రోజున కథలా పూర్ మండల కేంద్రంలో గల ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో జరుగు వివాహానికి వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను మన్నె గూడెం లో కలిసి వివాహ శుభ లేఖను అందజేశారు. తన కూతురు వివాహానికి తప్పకుండా హాజరవుతారని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారని అయిత మోహన్ తెలిపారు.

## మళ్లీ రోడ్ల పైకి కూరగాయలు ట్రాఫిక్ లో చిక్కుకున్న అంబులెన్స్ పట్టించుకోని మున్సిపల్ అధికారులు




**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి ఫిబ్రవరి 11:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో మంగళవారం వార సంతలో మళ్లీ రోడ్లపైకి కూరగాయల అమ్మకందారులు రావడంతో ట్రాఫిక్ సమస్య మళ్లీ మొదలైంది. మొన్నటి వరకు సాఫీగా సాగిన వార సంత నేడు సమస్యగా మారింది. గతంలో రోడ్లపై కూరగాయలు అమ్మడం వలన జమ్మికుంట కరీంనగర్ రోడ్ లో వార సంత జరగడం వలన ట్రాఫిక్ సమస్య ఉంటుందని మున్సిపల్ అధికారులకు జిల్లా కలెక్టర్ కు వార సంత ను రోడ్డుపై నుండి తీసి వేయాలని వినతి పత్రాలు ఇవ్వగా స్పందించిన అధికారులు గత రెండు నెలల నుండి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా సాగిస్తున్నారు. కానీ మళ్లీ మంగళవారం రోజున సాయంత్రం సమయంలో ట్రాఫిక్ జామ్ కావడంతో 108 కు కొంత సమయం పట్టింది ట్రాఫిక్ సమస్యను మున్సిపల్ అధికారులు సరిగా పట్టించుకోకపోవడంతోనే మళ్ళీ రోడ్లపైకి వచ్చారని జమ్మికుంట పట్టణ ప్రజలు ఈ సమస్యను వెంటనే అధికారులు స్పందించి మళ్లీ తలెత్తకుండా చేయాలని అధికారులను కోరుతున్నారు.